AUROBINDO

# అరబిందో ఫార్మా లిమిటెడ్

## పర్యావరణ, ఆరోగ్యం, భద్రత మరియు సుస్థిరత విధానం

అరబిందో లో పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యం, భద్రత మరియు వాటాదారుల శ్రేయస్సును నిర్ధారించే పద్ధతుల్లో మేము శ్రేష్ఠత సాధించడానికి కృషి చేస్తాము. ఈ ప్రయత్నాలు సంస్థాగత విధానాలు, ప్రామాణిక నిర్వహణ పద్ధతి మరియు నిర్వహణ నిబద్ధతల ద్వారా మద్ధతు ఇవ్వబడతాయి.

నేడు మేము చట్టపరమైన అవసరాలకు అనుగుణంగా, అవసరాలకు మించి ముందుకు వెళ్లడానికి మరియు బాధ్యతాయుతమైన తయారీ, వైవిధ్యం, సమర్ధవంతమైన పాలనను ప్రోత్సహించడానికి మరియు మన చుట్టూ ఉన్న సమాజాన్ని బలోపేతం చేయడానికి పర్యావరణ సామాజిక పాలన (ESG) పద్ధతుల యొక్క సమూల మార్పును క్రమంగా స్వీకరిస్తున్నాము.

<u>**మేము ఈ క్రింది విషయముల సాధనకు ప్రయత్నిస్తాము:**</u>

- ✓ చట్టపరమైన అవసరాలు, సంస్థ నైతికత, విలువలకు కట్టుబడి ఉండేలా సమర్ధవంతమైన పరిపాలన, పారదర్శకత మరియు అభివృద్ధిని ప్రోత్సహించే, సరియైన క్రమపద్ధతిని ఏర్పాటు చేయుటకు.

- ✓ కర్బన ఉద్గారాలు, నీటి వినియోగం మరియు వ్యర్థాల ఉత్పత్తిని తగ్గించడానికి, సహజ వనరులను బాధ్యతాయుతంగా ఉపయోగించుటకు.

- ✓ ప్రతికూల ప్రభావాన్ని, ప్రమాదాలను తగ్గించడానికి, వ్యర్థాల పునర్వినియోగం మరియు రీసైక్లింగ్‌ను మెరుగుపరచడానికి, కాలుష్యాన్ని నివారించడానికి, ఆరోగ్యకరమైన మరియు సురక్షితమైన పని వాతావరణాన్ని అందించడానికి వినూత్న మార్గాలు మరియు ప్రక్రియలను అవలంబించుటకు.

- ✓ పర్యావరణ మరియు సామాజిక పనితీరును మెరుగుపరచడానికి ప్రత్యక్షమైన, పరోక్షమైన ప్రయోజనాలను మరియు అవకాశాలను గుర్తించడానికి సరఫరాదారులను నిమగ్నం చేయుటకు.

- ✓ వైవిధ్యం, సమ్మిళితత్వం, నిరంతర అభ్యాసం మరియు ఉద్యోగులకు అనుకూలమైన పని వాతావరణాన్ని కల్పించుటకు.

- ✓ సమాజంలోని సామాజిక, పర్యావరణ మరియు ఆర్థిక అంశాలను నిరంతరం మెరుగుపరచడానికి సామాజిక కార్యక్రమాల ద్వారా విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్య సంరక్షణ, పోషకాహారం, పారిశుధ్యం, లింగ సమానత్వం, పర్యావరణ సుస్థిరత్వం మరియు గ్రామీణాభివృద్ధిని ప్రోత్సహించుటకు.

- ✓ కార్యకలాపాలు, ఉత్పత్తుల నాణ్యత మరియు సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి మా విలువలను సరఫరాదారులతో పంచుకోవడం ద్వారా సహకారం మరియు అనుబంధాన్ని పెంపొందించడం.

- ✓ అనుకూలమైన వాతావరణాన్ని నిర్మించడానికి సమర్ధవంతమైన సాంకేతికతలు, నిరంతర పరిశోధన, అభివృద్ధి ప్రయత్నాలు మరియు భద్రతా చర్యలను ఉపయోగించడం ద్వారా పర్యావరణ, వృత్తిపరమైన ఆరోగ్యం మరియు భద్రతా నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేయుటకు.

- ✓ దశాబ్దాల చర్య' లో నిర్దేశించిన లక్ష్యాలతో, ఐక్యరాజ్యసమితి యొక్క స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల (SDG) జాతీయ మరియు అంతర్జాతీయ విషయ సూచికకు దోహదపడుటకు.

అరబిందో గ్రూప్ కర్మాగారాలన్నీ ఈ విధానానికి కట్టుబడి ఉండి, మరియు క్రియాశీలక బాహ్య పరిస్థితుల మధ్య స్థితిస్థాపకతను నిర్మించడానికి వ్యవస్థలను మెరుగుపరుస్తాయి

ఈ విధానం దాని అనుకూలత కోసం క్రమానుగతంగా సమీక్షించబడుతుంది మరియు అవసరమైనప్పుడు నవీకరించబడుతుంది.

NITYANANDA REDDY KAMBAM

Digitally signed by NITYANANDA REDDY KAMBAM
DN: c=IN, o=Personal, title=5288, pseudonym=1a1abe4f90de45cc54ed8e71b65216d147b21140af7babb9a51427d1851a273c, postalCode=500034, st=Andhra Pradesh, serialNumber=71fcc5822dbc41583b42772c7d0a5ebef8131b0cc742203bf7cf153ba8910d2d, cn=NITYANANDA REDDY KAMBAM
Date: 2022.01.29 15:14:22 +05'30'

తేదీ: 24-01-2022

కే. నిత్యానంద రెడ్డి

వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్